మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పేద ప్రజలకు సీఎం సహాయనిధి గొప్పవరం..

### సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**ధరూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందించారు. నర్సింహులు తండ్రి ఆంజనేయులుకు చికిత్స నిమిత్తం రూ.24వేలు, సత్యారెడ్డికి రూ. 20 వేల చెక్కు, పాండుకు రూ.16 వేలు, ఆంజనేయులుకు రూ.6వేల చెక్కు, గోపాల్ రూ.5 వేల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైన పేద ప్రజలు వైద్యంకోసం ఖర్చు పెట్టిన డబ్బులను సీఎం సహాయనిధి ద్వారా 50 శాతం డబ్బుల రూపంలో లబ్దిదారులకు అందజేయడం జరుగుతుంది. కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కెసిఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్‌రాములు, వెంకటేశ్వర్‌రెడ్డి, చక్రంరెడ్డి, సలాం, ప్రభాకర్‌గౌడ్, సుధాకర్, అంజిసాగర్, రాజు, ధర్మనాయుడు, సీతారాములు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## ఓటరు అవగాహన ర్యాలీ విజయవంతం చేయాలి..

**ఆగస్టు 19న పరేడ్ గ్రౌండ్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు**

**ఓటరు ప్రాముఖ్యతపై ర్యాలీ : ర్యాలీ నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఆగస్టు 19న ఉదయం 9 గం.లకు ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్య పాలనలో ఎన్నికలలో ఓటు చాలా ప్రాముఖ్యమైందని, ఓటుహక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా అవగాహన కోసం ర్యాలీ చేపడుతున్నామని కలెక్టర్ అన్నారు. నారాయణపేటలోని పరేడ్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఓటు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## తిరగబడు తరిమికొట్టు కార్యక్రమంలో రైతులకు ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ..

**కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జడ్పీ చైర్‌పర్సన్ సరిత**

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 18 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం మల్దకల్ మండ పరిధిలోని అమరవాయి గ్రామంలో తిరగబడు, తరిమికొట్టు కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ కో ఆర్డినేటర్ జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ ఆధ్వర్యంలో అమరవాయి గ్రామంలోని పురవీధుల లో తిరిగి గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డబుల్ బెడ్‌రూం, తెల్లరేషన్‌కార్డు, పింఛన్‌లు, రోడ్లు, డ్రైనేజీవంటి సమస్యలను జడ్పీ చైర్ పర్సన్ సరిత దృష్టికి గ్రామస్తులు తీసుకు వచ్చారు. అక్కడక్కడ చేరికలు ఏర్పాటు చేసిన వేదిక వద్ద పలువు పార్టీల కార్యకర్తలు, నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సరిత సమక్షంలో చేరారు. గ్రామంలోని గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలు పూలమాలలు వేసి సన్మానించారు. వర్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు ఒకేసారి 2లక్షల రుణమాఫీ, మొదటి విడతలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేయడానికి కాంగ్రెస్‌పార్టీ సిద్ధంగా ఉందని కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు జడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుంది. ప్రతినిరుపేద కుటుంబానికి ఇల్లు, రేషన్‌కార్డు, ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్యశ్రీ, గ్యాస్500 తదితర సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బండ్లచంద్రశేఖర్‌రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, గట్టు కృష్ణ, రేవల్లె కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, మల్లెందొడ్డి మద్దిలేటి, రాఘవేంద్రరెడ్డి, తిమ్మప్ప, మధు, పూడూర్ ఈశ్వర్‌నాయుడు, ఇమ్మాన్యుయేల్, భాస్కర్‌రెడ్డి, ఎల్కూరు నరసింహులు, బాలు, తిమ్మప్ప, మహబూబ్, అంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ సరిత

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్..

**నవాబ్‌పేటలో పాపన్న విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి**

**భవన నిర్మాణ కార్మికుల భవనానికి శంకుస్థాపన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 18 ప్రభాతవార్త :** గత పాలకుల దురాగతాలను, అరాచకాలను ఎదిరించేందుకు ఆయుధం పట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నవాబ్‌పేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌జయంతి సందర్భంగా మన్నె శ్రీనివాసరెడ్డితో కలిసి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. తెలంగాణ వచ్చాక అన్నికులాలకు గౌరవం పెరిగిందన్నారు. నవాబ్‌పేట మండలంలోని పలుగ్రామాలకు, తండాలకు బిటిరోడ్లు మంజూరు కావడంపై ఆయా గ్రామాల నాయకులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.



సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపి మన్నె, ఎమ్మెల్యే



కార్మిక సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే

**అమరచింత, ఆగస్టు18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో అ మరచచింత మండలం 26 చెక్కులు, మున్సిపాలిటీకి చెందిన 22 మంది లబ్ధిదారులకు బీసీ బందు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న బీసీ బంధు, దళితబంధు, రైతుబంధు, రైతుభీమా, చేనేత బీమా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు. కులవృత్తులు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో బీసీ బంధు అమలు చేశారని లబ్ధిపొందిన వారు అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. బీసీ బంధు పథకం నిరంతరం ప్రక్రియ అని కుల వృత్తుల వారు వినియోగించుకోవాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు సమన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యేగా ఉన్నందుకు అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుక్క మాలతి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ ఎస్ఎ రాజు, జడ్పీటీసీ మార్క సరోజ, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి, ఎంపీడీవో జ్యోతి, ఎంపీవో నర్సింలు, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

# భవిష్యత్‌లో విద్యా రాజధానిగా వనపర్తి..!

- హైదరాబాద్ తరువాత అన్ని విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నా..
- సీఎం కేసీఆర్ సహకారంతో జిల్లాకు మెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్, మత్స్య, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తిటౌన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** భవిష్యత్తులో వనపర్తి విద్యా రాజధానిగా విరాజిల్లుతుందని, హైదరాబాద్ తరువాత అన్ని విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి లక్ష్మి గార్డెన్‌లో భారీ ఎత్తున నిర్వహించిన విద్యార్థి ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ప్రముఖ కవి కోయి కోటేశ్వర్ రావు లు హాజరయ్యారు. విద్యార్థి సమ్మేళనంలో భాగంగా విద్యార్థులకు పలు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి నగదు బహుమతులు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వనపర్తి జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ సహకారంతో మెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్, మత్స్య, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు తెలంగాణలో ఉన్న మెడికల్ కళాశాలలు కేవలం అయిదు మాత్రమేనని, అందులో మూడు హైదరాబాద్ రాష్ట్రంలో ఏర్పాటు చేసినవని, ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేసినవి కేవలం రెండు మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పుడు జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని, తెలంగాణ ఏర్పడిన తరువాత కొత్తగా ఆరు లక్షల పైచిలుకు ఐటీ ఉద్యోగాలు ప్రత్యక్షంగా వచ్చాయన్నారు. తెలంగాణలోని పారదర్శకత పారిశ్రామిక విధానం మూలంగానే ఇది సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో ఎవరూ ఊహించని కళాశాలలను వనపర్తిలో ఏర్పాటు చేయిస్తామని, పేద విద్యార్థులకు అవసరమైన ప్రతి కోర్సు వనపర్తిలో ఏర్పాటు చేయించాలన్న పట్టుదలతో పని చేస్తున్నానని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షులుగా ఎన్నికైన వారు అత్యధికులు హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న వారేనని, ఒకప్పుడు చదువుకోవడానికి ఎలాంటి వసతులు ఉండేవి కావు అని, తెలంగాణలో ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో విద్యార్థులు, యువత ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత స్థానాలలో నిలబడాలని, ఎంచుకునే లక్ష్యం గొప్పగా ఉండాలని, దానికి అనుగుణంగా పట్టుదలగా పని చేస్తు ముందుకు పోవాలని అన్నారు. సాధించాల్సిన దానికి పేదరికం అడ్డు కాదు .. దానికి అంబేద్కర్ మహాశయుడే నిదర్శనం అని, పట్టుదల ఉంటే కానిది లేదు అని అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది యువత, విద్యార్థుల కోసమేనని, ఒకప్పుడు ప్రతి నెలా సర్కారు ఇచ్చే కంట్రోల్ బియ్యం కోసం ఎదురుచూసిన దుస్థితి ఉండేదని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న భూములకు నీళ్లివ్వకుండా ఎండబెట్టి ఎక్కడో పండిన బియ్యాన్ని తీసుకొచ్చి ఇక్కడ ఇచ్చేదని, వాటినే మహా ప్రసాదం అనుకుని కంట్రోల్ బియ్యం తిని బతికామని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు తెలంగాణ వచ్చిన పదేళ్లకు ఇలా పేజీ తిరగేస్తే గత యాసంగి సీజన్‌లో దేశమంతా 94 లక్షల ఎకరాలలో వరి సాగయిందని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలో 56.40 లక్షల ఎకరాలలో వరి సాగు చేయడం జరిగిందని, ప్రస్తుతం తెలంగాణలో ఏటా 2.70 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం రైతుబందు కింద పెట్టుబడి ఇచ్చి ఉచిత కరెంటు ఇచ్చి సాగునీళ్లు ఇచ్చి, పండిన పంట కొనడం, రైతుల శ్రమ మూలంగా తెలంగాణ ఈ స్థాయికి చేరుకున్నదని, పంటలు పండడం మూలంగా ఒక రైతు మాత్రమే బాగుపడడు, రైతు కూలీలు, వ్యవసాయ అనుబంధ రంగాల మీద ఆధారపడి బతికే అన్ని రంగాల వారు బాగుపడతారని, పొట్ట చేతబట్టుకుని బతుకు దెరువు కోసం ఎక్కడికో వెళ్లాల్సిన పరిస్థితి లేదు అని, ఎవరికి చేతనయినంత పని వారు చేసుకుని హాయిగా జీవనం వెళ్లదీయవచ్చునని అన్నారు. వ్యవసాయ రంగం బలోపేతం చేయడం మూలంగా ఆ రంగంలో ఉపయోగించే ఎరువులు, యంత్రాలు, ఇంధన పరిశ్రమలు, అక్కడ పండే పంటలు, ఆ పంటల కోసం ఏర్పాటు చేసే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వంటి వాటి ద్వారా లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. తెలంగాణలో కూలీలు దొరక్క దేశంలోని 14 రాష్ట్రాల నుండి కూలీలు వచ్చి వ్యవసాయ, పారిశ్రామిక, ఇతర రంగాలలో పని చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఇప్పుడు తెలంగాణ వాసులకే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఉపాధినిచ్చే ప్రాంతంగా ఎదిగిందన్నారు. అంతకుముందు తెలంగాణ అమరవీరుల స్థూపానికి , బహుజన హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు , మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త వంగూరి ప్రమోద్‌రెడ్డి, సీనియర్ సమన్వయ కర్త రాములు యాదవ్, బీఆర్ఎస్ విద్యార్థి నేత మారెడ్డి నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి భాగ్యరాజ్, జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, విద్యార్థి నేతలు శ్రవణ్ కుమార్, గిరి, గంగప్రసాద్, గంధం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



విద్యార్థి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



విద్యార్థి ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన విద్యార్థులు

# మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయండి..

**ఈనెల 26న కోటి మొక్కలు నాటాలి : మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 18 ప్రభాతవార్త :** తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని, ఇందుకుగాను గుంతలు తవ్వడం పూర్తిచేసి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కోటిమొక్కలు నాటే కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి పెద్దఎత్తున కార్యక్రమం చేపట్టాలని అన్నారు. శుక్రవారం ఆమె హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సమీక్షించారు. కోటి మొక్కలకార్యక్రమంతో పాటు, వచ్చేవారం నాటికి సంపద వనాల కింద 90 శాతం లక్ష్యాలను పూర్తి చేయాలని, రానున్న రెండువారాల్లో లక్ష్యాన్ని పూర్తిగా నూటికి నూరు శాతం సాధించాలని ఆదేశించారు. నాటిన అన్ని మొక్కలకు జియో టాగింగ్ చేపట్టాలన్నారు. అన్ని నీటిపారుదల భూములలో సంపద వనాలను చేపట్టాలని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన రెగ్యులరైజేషన్ ఉత్తర్వులను వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆసరా పెన్షన్లకు సంబంధించి రానున్న నాలుగు రోజులలో ఆన్‌లైన్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, ఆఫ్‌లైన్ దరఖాస్తులను సైతం పరిశీలించి పెన్షన్ల మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా ప్రతినెల నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. గొర్రెల పంపిణీకి చర్యలు తీసుకోవడమే కాకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. బిసి, మైనార్టీ ఆర్థిక సహాయానికి సంబంధించి ఎప్పటికప్పుడు పురోగతి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. ఇళ్ల పట్టాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతిన పంపిణీ చేసేలా చూడాలన్నారు. 59 జిఓ కింద వచ్చిన దరఖాస్తులు పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ జి.రవినాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్ డిఆర్‌డిఓ యాదయ్య, డిపిఓ వెంకటేశ్వర్లు, గృహనిర్మాణశాఖ ఈఈ వైద్యం భాస్కర్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, నూరుల్ నజీబ్, సాంఘిక సంక్షేమశాఖ ఇంఛార్జి పాండు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, డిఆర్ఓ కెవివి రవికుమార్, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి మధుసూదన్, డిఎఫ్ఓ సత్యనారాయణ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# ఊరంతా సందడే..!!

**అన్నాసాగర్‌లో పండగ వాతావరణం**

**భక్తి శ్రద్ధలతో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట**

**ఎమ్మెల్యే ఆల సమక్షంలో ప్రతిష్టాపన కార్యక్రమాలు**

**భూత్పూర్, ఆగస్టు 18 ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్వగ్రామం అన్నాసాగర్‌లో గురువారం నుంచి పండగ వాతవరణం నెలకొంది. ఊరంతా సందడిగా మారింది. ఎమ్మెల్యే ఆల దంపతులు, వారి కుటుంబ సభ్యులు దగ్గరుండి ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 17 నుంచి 19 వరకు మూడురోజుల పాటు నిర్వహిస్తున్నందున ఊరు ఊరే పెద్ద పండగలా సంబురంగా జరుపుతున్నారు. తొలిరోజు గురువారం వేదమూర్తులైన పండితులు, బ్రాహ్మణోత్తములచే వేద మంత్రాల నడుమ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే ఆల కుటుంబీకులు నియోజకవర్గంలోని ప్రతి మనిషికి ఆహ్వానం పలికారు. తొలిరోజు దేవతలలో అగ్రగన్యుడు, అగ్రతాంబూలం పుచ్చుకునే దేవుడు, విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి విగ్రహ ప్రతిష్ట ఎమ్మెల్యే ఆల దంపతుల సమక్షంలో ఎంతో ఘనంగా జరిగింది. నియోజవకర్గంలోని ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో పాటు ఉమ్మడి జిల్లాల నుంచి వేల సంఖ్యలో అభిమానులు తరలిచ్చారు. చివరిరోజు శనివారం అధిక సంఖ్యలో భక్తులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, రాష్ట్రమంత్రులు హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



అన్నాసాగర్‌లో పునర్నిర్మితమైన శ్రీ ఆంజనేయస్వామి ఆలయం



నూతన దేవాలయం వద్ద భక్తుల కోలాహలం



రాజరాజేశ్వరి విగ్రహాల ప్రతిష్ట గావించిన ఎమ్మెల్యే ఆల

## సంక్షేమ పథకాల అమలుపై సమీక్షా సమావేశం...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ఆసరా ఫించన్ దారులు మృతి చెందితే వారి స్థానంలో భాగస్వామి ఆసరా ఫించన్ ధరఖాస్తు చేసుకొని ఉంటే అట్టి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఎంపీడీఓలను ఆదేశించారు. శుక్రవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్‌లో మండలాభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో సంక్షేమ పథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసరా ఫించను, గృహలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ ప్లాట్ల పంపిణీ, తెలంగాణకు హరితహారం తదితర పథకాలపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆసరా పింఛన్ తీసుకొని వారి జాబితాను డీఆర్‌డీఓ ద్వారా మండల అభివృద్ధి అధికారులకు పంపించడం జరుగుతుందని, దాని ఆధారంగా ఆయా గ్రామ పంచాయతీల్లో లేదా, మున్సిపాలిటిలో మృతి చెందిన ఆసరా పింఛన్ కొరకు ధరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా వచ్చిన ధరఖాస్తులను ఎంపీడీఓల స్థాయిలో పరిష్కరించి డీఆర్‌డీఓకు వారం లోపల పంపించాల్సిందిగా ఆదేశించారు. తెలంగాణకు హరితహారంపై సమీక్షా నిర్వహిస్తూ తెలంగాణ వజ్రోత్సవాల్లో భాగంగా ఆగస్టు 26 రాష్ట్రంలో ఒకే రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడమైందని, అందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాకు 4.2 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అందువల్ల ప్రతి గ్రామ పంచాయతీ నుంచి 27 తేదీనాడు 1000 మొక్కలు నాటే విధంగా ముందస్తు ప్రణాళిక చేసుకోవాలని ఎంపీడీఓలను ఆదేశించారు. 2023లో హరితహారంలో ఇచ్చిన లక్ష్యాలకు అదనంగా 20శాతం మక్కలు ఆగస్టు 26లోపు పూర్తి చేయాలన్నారు. నాటిన మొక్కలకు మడులు తయారు చేసి ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాల్సిందిగా ఆదేశించారు. దశాబ్ది సంపద వనాల్లో భాగంగా జిల్లాలో 51 వేల మొక్కలు నాటాల్సి ఉందన్నారు. అందుకు అనువైన స్థలం ఇరిగేషన్ శాఖ ద్వారా మిగిలిపోయిన స్థలాన్ని గుర్తించి సంపద వనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గృహలక్ష్మిపై సమీక్షిస్తూ ఈ నెల 15 వరకు వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పంచాయతీ సెక్రటరి ద్వారా స్క్రూటీని చేయించి పంపించాలని తెలిపారు. కుల ధృవీకరణ పత్రం, ఆదాయ పత్రం లేదని చిన్న చిన్న కారణాలతో గృహలక్ష్మి ధరఖాస్తులను తిరస్కరించవద్దని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహిస్తుందని, అందువల్ల 5 ఎకరాల కంటే తక్కువ భూమి కలిగిన రైతులను గుర్తించి పళ్ల తోటల సాగుకు ప్రోత్సహించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగ్‌రావు, డీపీఓ కృష్ణ, జెడ్పీ సీఈఓ ఊష, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్‌జీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి తదితరులు ఉన్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## అన్ని వర్గాల వారికి సామాజిక భవనాలు నిర్మాణాలు..

**రూ.10లక్షలతో కమ్యూనిటి హాల్ భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ**

**ఇటిక్యాల, ఆగస్టు 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుటాన్‌దొడ్డి గ్రామంలో వడ్డెరసంఘం బిసి కమ్యూనిటి హాల్ భవనం, ప్రహరీగోడ నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలతో చేపట్టే భవనానికి శుక్రవారం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం హాజరై భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని మతాలు, అన్ని కులాలు, అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గంలో కుల మతాలకతీతంగా సామాజిక భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నారని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు జయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మధునాయుడు, సుంకన్న, రాముడు, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, నాయకులు శివుడు, ప్రభుదాసు, పరమేష్‌గౌడ్, రవి, జమ్మన్న పాల్గొన్నారు.



కమ్యూనిటి హాల్ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

## ఘనంగా చింతలకుంట గ్రామంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**కెటిదొడ్డి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చింతలకుంట గ్రామంలో గౌడ కులస్తుల గ్రామ అధ్యక్షులు పెద్ద ప్రతాప్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి మహనీయుని జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహిస్తున్నందుకుగాను తెలంగాణ ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. సర్వాయి పాపన్న చేసిన సేవలను కొనియాడారు. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కదుపు మండి కత్తిపట్టిన వీరుడని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గరక ఎల్లగౌడ్, చింతలకుంట గౌడకుల సంఘ సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు..



**మల్దకల్, ఆగస్టు 18 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండల కేంద్రానికి చెందిన నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు ఎల్ఐసి మల్దకల్ ఆధ్వర్యంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో ఎల్ఐసి మల్దకల్,వెంకటేష్, సవారన్న, చంద్రన్న, వెంకటేష్, శ్రీను, లక్ష్మన్న, నర్సింహులు, గోవర్ధన్, రాజశేఖర్, నరేష్, ఆంజనేయులు, రమేష్, తిమ్మప్ప,రాజేష్, శ్రీనివాసులు, కృష్ణస్వామి, చంద్రశేఖర్, తిరుమలేష్, తిమ్మప్ప, లక్ష్మణ్, రవి, జగదీష్, రామకృష్ణ, తిరుమల శ్రీనుతో పాటు దాదాపు 100 మందికిపైగా కాంగ్రెస్, బిజెపి పార్టీలను విడిచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు నాగర్‌దొడ్డి వెంకటరాములు, సీతారాంరెడ్డి, చక్రంరెడ్డి, నరేందర్, రామాంజనేయులు, భగీరథ, వంశీ, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి..



**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ సృజన ఆదేశాల మేరకు ఎస్పీ, జిల్లా పోలీస్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని 17వ శతాబ్దంలోనే గొంతెత్తి నినదించడమే కాకుండి పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. సాధారణ వ్యక్తిగా ఉంటూ తనకు ఎదురైన అణిచివేలను ఎదుర్కొంటూ తానే సైన్యం తయారు చేసుకుని దొరల గడీలను, భూస్వామ్య గుత్తాధిపత్యాన్ని అణిచివేసిన బహుజనుడని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సతీష్‌కుమార్, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ రామస్వామి, ఎస్బి రామకృష్ణ, సూపరింటెండెంట్ నయీమ్, ఐటిసెల్, డిసిఆర్బీ, ఎస్బీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లెప్రసీ సర్వేను పరిశీలించిన డా.శశికళ



**మల్దకల్, ఆగస్టు 18 ప్రభాతవార్త :** జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్దకల్‌లో తాటికుంట సబ్‌సెంటర్‌లో లెప్రసీ సర్వేను ఆశా కార్యకర్తలు టీం సభ్యులు ప్రతి ఇంటిని సందర్శించాలని తెలిపారు. గ్రామాలలో బిపి, షుగర్ పేషెంట్లకు కాంబినేషన్ మందులు వచ్చాయని ఈ మందులు నెలనెల పరీక్షల అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో అత్యవసర సర్వీసుల కొరకు 108, 102 వాహనాలు ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలిపారు. గ్రామాలలో ఆర్ఎంపి వారితో పరీక్ష చేయించుకోవడం మంచిది కాదని పిహెచ్‌సిలకు వచ్చి చూయించుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి ప్రోగ్రాం ఆఫీసర్ డా.రాజు, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా. స్వరూపారాణి, డిపిఎం మాధవి, డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి, సిహెచ్ఓ వెంకటస్వామి, సూపర్‌వైజర్ సత్యమ్మ, డిపిసి శ్యాంసుందర్, మక్తల్ సబ్ సెంటర్ ఎఎన్ఎం శివజ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం...

**-మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**కల్వకుర్తి, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రక్తదానం చేయడం వల్ల మనం ఎంతో మంది ప్రాణాలను కాపాడినవారమవుతామని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి 3వ వర్ధంతిని పురస్కరించుకొని బ్లడ్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. రక్తదాన శిబిరంలో 54 మంది రక్తదానం చేశారన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తికి మనరక్తం అవసరపడటం, అవతలి వ్యక్తి దృష్టిలో దేవుడితో సమానమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహేద్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు ఎడ్మ మాధవరెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ దారమోని గణేష్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, బ్లడ్ క్యాంప్ సిబ్బంది, డాక్టర్లు శివరాం, నాయకులు కుడుముల రవిందర్‌రెడ్డి, సూరి తదితరులు ఉన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గొంగళ్ల రంజిత్ పలకరింపు కార్యక్రమం..



**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 18 ప్రభాతవార్త :** నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని రెండు, మూడు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ గడప గడప తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం దశాబ్దాలుగా కుటుంబ పాలనలో అభివృద్ధికి, సంక్షేమానికి దూరంగా నెట్టివేయబడ్డదని రాబోయే రోజుల్లో చిత్తశుద్ధి గల బహుజన నాయత్వం కోసం కృషి చేయడానికి కలిసికట్టుగా ముందుకెళ్దామని కోరారు. ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ, పేద వర్గాల తరపున ప్రశ్నించే గొంతుకగా పోరాటం చేస్తున్నామని, గద్వాల పట్టణ ప్రజలు ప్రశ్నించే గొంతుకలకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, నాయకులు విష్ణు, బలరాంనాయుడు, రంగస్వామి,తిమ్మప్ప, చిన్నరాముడు, వెంకట్‌రాములు, మల్దకల్ జగదీష్, మీసాల కిష్టన్న, నరసింహ, లక్ష్మన్న, ఆశన్న, నేతన్న, భూపతి, జమన్న, సర్వీస్ భీమన్‌గౌడ్, దస్తగిరిగౌడ్, ఏసు, ఉపేంద్ర, తిమ్మప్ప, వీరన్న, జ్ఞాని పాల్గొన్నారు.

# సొంత ఆస్తులమ్మి నియోజకవర్గ అభివృద్ధి చేసిన ఘనత కిష్టారెడ్డిది...

**- రైతు పక్షపాతి... ప్రజల మనిషి - వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యేగా రాజకీయ ప్రస్థానం..**



ఎడ్మ కిష్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



పాలమూరు చౌరస్తాలో నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి,ఆగస్టు18, ప్రభాతవార్త:** మానవత్వానికి, మంచి మనస్సుకు నిదర్శనం కరెంట్ కిష్టన్న. రైతు సమస్యలపై నిరంతరం పోరాడుతూ రైతుల పక్షపాతిగా కల్వకుర్తి ప్రాంతంలో పేరొంది... ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న రైతు నాయకుడు. రైతుల సేద్యంపై అనునిత్యం పర్యవేక్షణ చేస్తూ రైతు పండించిన పంటలను కాపాడేందుకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని నిరాహార దీక్షలు చేస్తూ ఈ ప్రాంతంలో కరెంట్ కిష్టన్నగా పేరొందిన మహానుభావులు ఎడ్మ కిష్టారెడ్డి అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు పేర్కొన్నారు. శుక్రవారంకల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి 3వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్,మాజీ ఎంపీ మందజగన్నాథం,జడ్‌పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు విచ్చేసి కిష్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే,మాజీఎమ్మెల్యేలు మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతానికి సాగునీటిని అందించేందుకు నడుం బిగించి ఉద్యమాలను చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి భీడు భూములకు కృష్ణమ్మ నీటిని అందించి మాగాణిగా మార్చి ప్రజల మనిషి, రైతు పక్షపాతిగా పేరొందారు. వార్డు సభ్యులు స్థాయి నుంచి ఎమ్మెల్యేగా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించి ప్రతినిత్యం ప్రజల, రైతుల సమస్యలే తన సమస్యలుగా భావించి రైతు సమస్యను పరిష్కరించేందుకు నేనున్నాననే భరోసాను కల్పిస్తూ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వారు కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివగంత వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో ముద్దుగా కిష్టన్న అని పిలిపించుకున్న ఏకైన వ్యక్తి... ఏ పార్టీలో ఉన్న ప్రజల సమస్య లు పరిష్కరించడమే ధ్యేయంగా పని చేశారని గుర్తు చేసుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నీటి ని తీసుకొచ్చేందుకు అలుపెరుగని పోరాటం చేశారు. ఎడ్మ కిష్టారెడ్డి ఏ ప్రాంతానికి వెళ్లిన తన వెంట నడిచిన కార్యకర్తలు, అభిమానుల ను పేరు పెట్టి పిలువడం ఆయన ప్రత్యేకత అని తెలిపారు. ఎంతో మంది తన శిష్యులకు రాజకీయ ఓనమాలు నేర్పించి ప్రజాక్షేత్రంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకు దక్కిందని గుర్తు చేశారు. ఎంతో మందినిప్రజాప్రతినిధులుగా గెలిపించి రైతు నాయకుడిగా, ప్రజల పక్షపాతిగా ఎడ్మ కిష్టారెడ్డి కీర్తి ప్రఖ్యాతలు గడించారన్నారు. మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి మన మధ్యలో లేక మూడో సంవత్సరం అవుతుందని, కానీ కిష్టారెడ్డి మూడోవ వర్ధంతికి హాజరైన ప్రజలను, అభిమానులను చూస్తే... కిష్టారెడ్డి చనిపోలేదు... జనాల హృదయాల్లో ఇంకా బ్రతికే ఉన్నారన్నారు. వర్ధంతికి వచ్చిన ప్రజలు ఇలాంటి నాయకుడు మళ్ళీ వస్తారా?, నీతి నిజాయితీగా పనిచేసిన నాయకుడు వందల్లో ఒక్కరే ఉంటారనని, ఆ ఒక్కరు మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి అని చెప్పుకుంటుంటే చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. రాజకీయాలు చేస్తే ఇలా ప్రజల కోసం చేయాలని, స్వలాభం కోసం కాదని వారు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికై స్వంత ఆస్తులు అమ్మి అభివృద్ధి పరిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మనిషి ఉన్నప్పుడు తన విలువ తెలియదు, లేనప్పుడే తన విలువ తెలుస్తుందని, ఎంత సంపాదిస్తున్నాం కాదు, ఎంత విలువలతో బ్రతుకుతున్నాము అనేది ముఖ్యమన్నారు. కిష్టారెడ్డి జీవిత చరిత్ర ఎంత చెప్పిన తక్కువే అనిపిస్తుందన్నారు. కిష్టారెడ్డి పేరిట 2 ఎకరాల స్థలాన్ని క్రాంతి ట్రస్ట్‌కు కేటాయించామని, ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు, నిరుపేదలకు సహాయ పడటం ముఖ్య ఉద్దేశ్యమని మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి తనయుడు ఎడ్మ సత్యం పేర్కొన్నారు. పది మందికి సహాయం చేయాలన్నది తన తండ్రి ఆశయమని, ట్రస్ట్ ద్వారా ఆ ఆశయాలను నిలబెడుతానన్నారు. అంతకు ముందు కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బ్రంగి ఆనంద్‌కుమార్, వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వెల్దండ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కౌన్సిలర్లు బోజిరెడ్డి, బాలునాయక్,గోరటి శ్రీను, సూర్యప్రకాష్‌రావు, ఎంపీపీ సామ మనోహర, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు ఎడ్మ మాధవరెడ్డి, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠం
# జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి దేవాలయం

**జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకున్న సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ**



జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న స్థితప్రజ్ఞ

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠం అలంపూర్ జోగులాంబ దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్‌గౌడ్, రాష్ట్ర కమిటి సభ్యులు, జిల్లా కమిటి సభ్యులు దర్శించుకోవడం జరిగింది. సీపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ కొరకు మార్గం సులభతరం చేయమని జోగులాంబ అమ్మవారిని కోరడం జరిగిందన్నారు. జిల్లా, మండల శాఖలచే రాష్ట్ర కమిటిని సన్మానించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ రాష్ట్రశాఖ పిలుపు మేరకు జులై 16న అలంపూర్ జోగులాంబ అమ్మవారి దేవాలయం నుండి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర దిగ్విజయంగా ప్రారంభమై జులై 31న యాదాద్రి నరసింహస్వామి దేవాలయం వద్ద ముగిసింది. ఈ పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర భారీ స్థాయిలో 3 లక్షల సిపిఎస్,ఒపిఎస్, ఉద్యోగ, ఉపాధ్యాయులను ఐక్యం చేసిందన్నారు. సిపిఎస్ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి పాత పెన్షన్ సాధన సాకార సభను ఆగస్టు 12న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దాదాపు రెండు లక్షల ఉద్యోగ ఉపాధ్యాయులచే విజయవంతం చేయడం జరిగిందన్నారు. మా సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రధాన ఆకాంక్ష సిపిఎస్ రద్దును ముఖ్యమంత్రి మా సమస్యను తీర్చాలని ఆశాభావంతో మూడు లక్షల 30 వేల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు ఎదురుచూస్తున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాల్వల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్‌గౌడ్, రాష్ట్ర సహ అధ్యక్షులు విష్ణు, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్‌కుమార్, జిల్లా సహ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నవీన్‌కుమార్‌రెడ్డి, పరుషరాముడు, రజిని, అలంపూర్ మండల అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, అయిజ మండల అధ్యక్షులు వీరేష్, మానవపాడు మండల అధ్యక్షులు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ,అయిజ మండల ఉపాధ్యక్షులు గోవిందు, మండల బాధ్యులు జైలేశఖర్ పాల్గొన్నారు.

## సర్వాయిపాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిస్తాం..



సర్వాయిపాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**కల్వకుర్తి,ఆగస్టు18,ప్రభాతవార్త:** సాయుధ తెలంగాణపోరాట యోధుడు సర్వాయిపాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ వద్ద ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రంగి ఆనంద్‌కుమార్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రజాకారుల పాలనలో తెలంగాణ ప్రజలు దోపిడి, అరాచాకాలకు గురి చేస్తూ రజాకారులు నానా హింసలు పెట్టిన సమయంలో సర్వాయిపాపన్నగౌడ్ తెలంగాణ ప్రజలను కాపాడుకునేందుకు ఉద్యమ సారథిగా ఉండి తెలంగాణ ప్రజలను కాపాడిన ఘనత సర్వాయి పాపన్నకే దక్కిందని ఆయన పేర్కొన్నారు. పాపన్నగౌడ్ కేవలం ఒక గౌడ కులానికి చెందిన వ్యక్తి కాదని, ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని అన్నారు. గోల్కొండ నుంచి ఢిల్లీ కోట వరకు అద్భుత విజయాన్ని సాధించి చరిత్రలో ఒక గొప్ప వీరుడిగా నిలిచారని ఆయన కొనియాడారు. ఆయన వీరత్వం అందరికి ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ జెడ్పీటీసీ బాలస్వామిగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్‌గౌడ్, ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ, వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, బోజిరెడ్డి, బాలునాయక్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, నాయకులు నీరుకంటి రాఘవేందర్‌గౌడ్, దుర్గప్రసాద్, సదానందంగౌడ్, నరేష్‌గౌడ్, మ్యాకల రాజేందర్, ఆనంద్‌గౌడ్, రుక్కుల్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జయంతి వేడుకలు..



పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు 18, ప్రభాతవార్త:** తెలంగాణ బహుజన, గౌడల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన కృషి చరిత్రలో ఎప్పటికి నిలిచిపోతుందని నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి కార్యక్రమానికి మున్సిపల్‌చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో అణిచివేతకు,వెట్టిచాకిరి,బానిసత్వం,తరతరాల ఊడిగం,విలువ లేని కులాల కుచెందిన సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ అణిచివేయబడ్డ కులాలను ఏకం చేసి మొగులాల్‌పై తిరుగుబాటు చేసి ఔరంగజేబునే గడగడలాడించిన ధీరశాలి అని ఆమె పేర్కొన్నారు. రజాకారుల పాలనలో తెలంగాణ ప్రజలు దోపిడి, అరాచాకాలకు గురి చేస్తూ రజాకారులు నానా హింసలు పెట్టిన సమయంలో సర్వాయిపాపన్నగౌడ్ తెలంగాణ ప్రజలను కాపాడుకునేందుకు ఉద్యమ సారథిగా ఉండి తెలంగాణ ప్రజలను కాపాడిన ఘనత సర్వాయి పాపన్నకే దక్కిందని ఆమె తెలిపారు. కార్యమ్రకంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్‌జీ,ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాంలాల్,ఎక్సైజ్ సీఐలు పరమేశ్వర్‌గౌడ్, ఏడుకొండలు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పకీరయ్యగౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లయ్యగౌడ్,టౌన్ అధ్యక్షులు నాగరాజుగౌడ్, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్‌గౌడ్, కోశాధికారి ప్రసాద్‌గౌడ్,నాయకులు కేశవులుగౌడ్,లచ్చయ్యగౌడ్,ఆంజనేయులుగౌడ్,సత్యంగౌడ్,బాలరాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణలోని మొట్టమొదట బహుజనరాజు



సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**గండీడ్, ఆగస్టు 18 ప్రభాతవార్త :** చరిత్ర పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, జలాషాపూర్ గ్రామంలో జన్మించారు. చుట్టుపక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర అనేవారు తండ్రి చిన్నతనంలోనే చనిపోయారు. నర్సమ్మ అతడి తల్లి, అందరు అతన్ని పాపన్నగౌడ్ అని పాపన్నదొర అని పిలిచేవారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలలో మండల పిఏసిఎస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, కప్లాపూర్ మాజీ ఎంపిటిసి ఆశన్న, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరుకృష్ణయ్య, వెన్నచెడ్ దశర్, రిటైర్డ్ జిహెచ్ఎం భీమయ్య, యువ నాయకులు జోగు కృష్ణయ్య, భగవంతుగౌడ్, మహెందర్, మహ్మదాబాద్ బాలయ్య, అంజిలయ్య, చెక్క నర్సింలు, గుముడాల ఆంజనేయులు, తువ్వగడ్డ తండా కోట్యానాయక్, కొడంగల్ మల్కప్ప, ఖాసీం పాల్గొన్నారు.

## టీ పాయింట్‌ను ప్రారంభించిన కొండ ప్రశాంత్‌రెడ్డి



**దేవరకద్ర,ఆగస్టు 18 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి టీ పాయింట్ ను ప్రారంభించారు.దేవర కద్ర మండలం చిన్నరాజమూర్ గ్రామానికి చెందిన కే. రాజ్‌కుమార్ టేక్-వే టీ పాయింట్‌ను తెరిచారు. ఈ టీ పాయింట్ ప్రారంభోత్స కార్యక్రమానికి కొండ ప్రశాంత్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలచేసిన అనంతరం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన కొండ ప్రశాంత్‌రెడ్డిని టీ పాయింట్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ యవజననాయకులు భరత్‌కుమార్,అల్లి రాజయ్య, కావలి అంజనేయులు,గొల్ల బాలయ్య,కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు,మణిదీప్,అంజి,చంటి తదితరులు పాల్గొన్నారు.

## పాగుంట వెంకన్న దర్శనం చేసుకున్నమాజీ ఎమ్మెల్యే డికె భరతసింహారెడ్డి



**కెటిదొడ్డి,ఆగస్టు 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీశ్రీ పాగుంట వెంకన్నస్వామి వారిని శుక్రవారం గద్వాల మాజీ ఎమ్మెల్యే డిఎ భరత్‌సింహారెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ నందిన్నె ప్రకాష్‌రావు, బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపురం రామచంద్రారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు..



**కోయిల్‌కొండ,ఆగస్టు 18 ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన కోయిల కొండలో వివేకానంద చౌరస్తాలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల గౌడసంఘం అధ్యక్షులు పవన్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ బడుగు, బలహీన వర్గాల కోసం అందించిన సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. బహుజనుల హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మండల గౌడసంఘం నాయకులు జగన్‌గౌడ్, ఆశన్నగౌడ్, ఈనాడు నరసింహులుగౌడ్, మల్లికార్జున్ గౌడ్,విక్రమ్‌గౌడ్, పరంధాములుగౌడ్, లక్ష్మినారాయణగౌడ్, బాలయ్య గౌడ్, భరత్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, తిరుపతిగౌడ్, బాలుగౌడ్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల నాయకుడు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి



**అమరచింత,ఆగస్టు 18, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి నిరంతరం పని చేసిన గొప్ప వ్యక్తి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి అని టీడీపీ మండల అధ్యక్షులు మోదీ మనోహర్ రాజ్, మహబూబ్ నగర్ టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి తిరుమలేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి హయాంలో అమరచింత ఎత్తిపోతల పథకం అమలు చేసి రైతుల కళ్లల్లో ఆనందం నింపిన గొప్ప వ్యక్తి అని అన్నారు.

అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించిన ఘనత ఆయనకు ఉందని ఇప్పటికీ నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి పనులు ప్రజలలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి ఆశయ సాధనకై టీడీపీ కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని వారు కోరారు.

# బహుజనుల హక్కులకై పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

**- సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి టౌన్,ఆగస్టు 18, ప్రభాతవార్త:** బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా నివాళులరినపంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆ రోజుల్లో ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్‌ఆశయాలను ఆచరణలో పెడుతు బహుజనులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతి రావు, జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్, జిల్లా అధికారులు సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు

## యువకులు స్వశక్తితో ఎదగాలి

**- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్**



మిల్క్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

**వనపర్తి టౌన్,ఆగస్టు18, ప్రభాతవార్త:** యువకులు స్వశక్తితో ఎదగాలని, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలకు వెళ్లాలని అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లోని అపోలో ఫార్మసీ పక్క సందులో వెన్నెల 4వ మిల్క్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ... కొందరు నిరుద్యోగులు ఐక్యంగా పని చేస్తు కొన్ని బ్రాంచ్‌లు ప్రారంభిస్తు, అందరికీ ఆదర్శంగా ఉంటూ, స్వశక్తితో ఎదగాలని, ఇతరులపై ఆధారపడకుండా తమ కుటుంబాలను తామే పోషించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ పాల కేంద్రాలను అందరూ ఆశీర్వదించి వారి నిర్ణయాన్ని స్వాగతించి వారికి ప్రోత్సాహం ఇవ్వాలని వీరి ఆశయాలను ఆహ్వానిస్తు మరికొందరు కూడా స్వశక్తితో పలు రకాల చిన్న చిన్న పరిశ్రమలు, షాపులను ఏర్పాటు చేసుకుని తమ కుటుంబాలను పోషించే ఎత్తుకుఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్‌తో పాటు ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధంనాగరాజు,సమాజ్‌వాదిపార్టీ అధ్యక్షులుజానంపేట రాములు, సీపీఐ కార్యదర్శి రమేష్, టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ, వైఎస్ఆర్ టీపీ జిల్లా యువత అధ్యక్షుడు బొడ్డుపల్లి సతీష్, టీడీపీ నాయకులు ఖాదర్, వెన్నెల కేంద్రం అధిపతి భాస్కర్, శ్రీకాంత్, సురేష్, కాంగ్రెస్ యువనాయకుడు తైలంహరీష్, షాపు ఓనర్ బంధువులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు

**భూత్పూర్,ఆగస్టు 18 ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో భూత్పూర్‌మండలం పోతులమడుగు గ్రామానికి చెందిన దాదాపు 15 మంది కాంగ్రెస్, బిజెపిలకు చెందిన కార్యకర్తలు శుక్రవారం బిఆర్ఎస్‌లో చేరారు. అన్నాసాగర్‌లోని ఎమ్మెల్యే ఆల క్యాంపు కార్యాలయంలో వీరంతా గులాబి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరిని ఎమ్మెల్యే ఆల గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల తాము ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరారని ఎమ్మెల్యే ఆల స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మానెమోని సత్యనారాయణ,మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, ముడా డైరెక్టర్లు సత్తూరు చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి, మాజీఎంపిటిసి రమేష్‌చందర్, బిసిసంఘం అధ్యక్షుడు బోల వెంకట్రాములు, నాయకులుబోయిని కృష్ణయ్య, బగ్గిరాములు, బోల ఆంజనేయులు, జగదీశ్వర్ పాల్గొన్నారు.

## నూతన జిల్లా యువజన కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్‌కు ఘన సన్మానం



**వనపర్తి టౌన్,ఆగస్టు18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ మీడియాసెల్ చైర్మన్ నందిమల్ల చంద్రమౌళిని రాష్ట్ర అధ్యక్షుల వారి నివాసంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాండుసాగర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుజయకర్‌రెడ్డి,శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు శ్రీహరి,రాజు, వనపర్తి అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆవుల రమేష్, కొంకి రమేష్, యాదగిరి, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**కోయిల్‌కొండ,ఆగస్టు 18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో నేడు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పర్యటించనున్నారని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు గదులకు శంకుస్థాపన చేసి, కస్తూర్బా గాంధి గురుకుల విద్యాలయం నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి భూమిపూజ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ ప్రతినిధులు విధిగా హాజరు కావాలని కోరారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన



**ఇటిక్యాల,ఆగస్టు18 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో ఇల్లులేని నిరుపేదలకు సొంత ఇల్లు నిర్మాణం కొరకు మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు రాగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదే శాల మేరకు ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు ప్రజల నుండి ఎంపిడిఓ కార్యాలయంలో దర ఖాస్తులను తీసుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కోదండపురం గ్రామ పంచాయతీలో ఎంపిడిఓ రాఘవ గ్రామంలో గృహలక్ష్మి దరఖాస్తులను దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. దరఖాస్తును శనివారంలోగా పూర్తి చేయాలని పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వర్‌రెడ్డిని ఎంపిడిఓ ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని ఎంపిడిఓ రాఘవ పరిశీలించి కేంద్రంలో పిల్లలు సక్రమంగాహాజరయ్యేలా చూసుకోవాలని ఆదేశించారు.

## భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**ఇటిక్యాల,ఆగస్టు 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని యాక్తాపురం గ్రామంలో ఎంపిటిసి నీలిపద్మ, తల్లి సుభద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

**- మంత్రి నిరంజన్‌రెడ్డి కృషితో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు - జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్**

**వనపర్తి టౌన్,ఆగస్టు 18, ప్రభాతవార్త:** మొగలాయిల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం జలాషాపూర్ గ్రామంలో పాపన్నగౌడ్ జన్మించాడని ఆయన తెలిపారు.పాపన్నగౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు,బహుజన చక్రవర్తి బహుజననాయకుడు అని ఆయన తెలిపారు. సర్వాయి పాపన్నగౌడ్ ఆగస్టు18 జయంతి, ఏప్రిల్ 2న వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని2022 అక్టోబర్ 30న తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఆ మహనీయుని జయంతి వర్ధంతిని జరుపుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**-అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**దేవరకద్ర,ఆగస్టు18 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రావణమాసం తొలి శుక్రవారంసందర్భంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో గోవిందు,అరుణ, సుదర్శన్, లావణ్య, శ్రీనివాసులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గోవి oదు అధ్వర్యంలో భక్తులకు అల్పా హారం ఏర్పాటు చేశారు.



దేవరకద్రలో వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీలతోపాటు స్థానికఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల పట్ల నిష్పక్షపాతంగా పని చేసి న్యాయం వైపు నిలబడాలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

**అడ్డాకుల,ఆగస్టు18, ప్రభాతవార్త:** ప్రజల పట్ల నిష్పక్షపాతంగా పని చేయడంతో పాటు న్యాయం వైపు నిలబడాలని ఇటీవల ఎస్ఐ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన తారక్ యాదవ్‌కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. ఎస్ఐ ఫలితాలలో ఉద్యోగం సాధించిన పేదింటి ఆడబిడ్డ తారక యాదవ్‌ను శుక్రవారం వెల్టూరు రైతు వేదికలో ఘనంగా సన్మానించారు. మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి నియోజకవర్గం అడ్డాకల్ మండలంలోనిబలీదుపల్లి గ్రామానికి చెందినవెంకటేశ్వరమ్మ, వెంకటేష్ గ్రామ పంచాయతీ డ్రైవర్ కూతురు బి.తారక యాదవ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఐ ఫలితాలలో సివిల్ కేటగిరి జోన్ 7 జోగులాంబ పరిధిలో జనరల్ మహిళ కేటగిరిలో మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించారు.పేద కుటుంబంలో పుట్టి గొప్పగా చదివి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు వనపర్తి నియోజకవర్గానికి జన్మనిచ్చిన ఊరికి పేరు తెచ్చినావని కొనియాడారు.మా అమ్మ గారి పేరు కూడా తారకమ్మ అని గుర్తు చేస్తు ఇంకా ఇంతటితో ఆగకుండా గ్రూప్స్‌కు ఎంపికై ఉన్నత ఉద్యోగం సాధించాలని,ప్రస్తుతం జాబ్‌లో చేరిన తరువాత ప్రజల పట్ల నిష్పక్షపాతంగా ఉంటూ న్యాయం వైపు నిలబడి ప్రజల అభిమానాన్ని చూరగొనాలని తారకకు సూచించారు. తారక యాదవ్‌ను మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో పాటు అడ్డాకల్ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి శాలువాతో సన్మానించి,స్వీట్‌తినిపించి అభినందించారు.చదువులో తారకను ప్రోత్సహించిన తల్లిదండ్రులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల పెద్ద మందడి మండలాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్ఐ ఉద్యోగం సాధించిన తారక యాదవ్‌ను అభినందిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## సమస్యలకు నిలయంగా బీసీ వసతి గృహం

- **ఎస్ఎఫ్ఐ బృందానికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసిన వీపనగండ్ల బీసీ హాస్టల్ విద్యార్థులు**
- **బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ సమరభేరి జీపు యాత్ర బృందం డిమాండ్**

**వీపనగండ్ల,ఆగస్టు18, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహానికి ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ – ప్రభుత్వ విద్యా పరిరక్షణకై సమరభేరి జీపుయాత్ర వీపనగండ్లకు చేరుకోవడంతో మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల బీసీ వసతి గృహాన్ని సందర్శించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా యాత్ర బృందం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ...జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇతర గ్రామాల నుండి వస్తున్నప్పటికీ గత కొన్ని సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అనేకసార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేదన్నారు. తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని అదే విధంగా ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ బృందానికి హాస్టల్ విద్యార్థులు వినతిపత్రాన్ని అందించారు. ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలనుపెంచాలని పెంచిన ఛార్జీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.హాస్టల్‌లో మెనూ అమలు కాకుండా పేద విద్యార్థుల కడుపు కొడితే సహించబోమని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని అన్నారు.తక్షణమే మెనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా అదే విధంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ఇప్పటి వరకు వసతి గృహాలలో మెడికల్ క్యాంపు నిర్వహించలేదని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విద్యార్థుల ఆరోగ్యంపై కానీ విద్యారంగంపై కానీ పర్యవేక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. తక్షణమే అధికారులు తమ కార్యాలయాలను వదిలేసి విద్యార్థుల గృహాలను,విద్యా సంస్థలను సందర్శించి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా వసతిగృహాలలో పాఠశాలలో జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బందిని వెంటనే నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. విద్యార్థులకు వానాకాలం, చలికాలంలో చలి నుండి రక్షించుకోవడానికి మెరుగైన దుప్పట్లు పంపిణీ చేయాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ చదువు చదువుకై పోరాడు అనే నినాదంతో ఎక్కడ సమస్యలు ఉన్న ఎస్ఎఫ్ఐ ముందుంటుందని సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాడుతుందని అన్నారు. అదే విధంగా బాలుర బాలికల సంక్షేమ వసతి గృహాలలో రాత్రివేళ ప్రతి హాస్టల్‌లో సెక్యూరిటీని నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాత్ర బృందం సభ్యులు మల్లేష్,ఈశ్వర్,మహేష్, వంశీ, ప్రసాద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ జీపుయాత్ర కమిటీ సభ్యులకు వినతిపత్రం అందజేస్తున్న బీసీ వసతి గృహ విద్యార్థులు

## ఆరెకటికలను బీసీ ఏ ఉప కులాలుగా గుర్తించాలి

**- ఆరెకటిక మండల అధ్యక్షుడు శివాజీ**

**వీపనగండ్ల ,ఆగస్టు 18, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రం నుండి ఆరెకటిక కులాల హక్కుల సాధన కొరకు శుక్రవారం ఆరెకటిక రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఛలో ఇందిరా పార్కు దగ్గర మహా ధర్నా కోసం వీపనగండ్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి ఆరెకటిక కులస్తులు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల ఆరెకటిక సంఘం అధ్యక్షుడు శివాజీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆరెకటికల కోసం మద్యం టెండర్లలో 30 శాతం రిజర్వేషన్ కేటాయించాలని, బీసీడీ రిజర్వేషన్ నుండి బీసీ ఏ రిజర్వేషన్ హోదాకల్పిస్తు జీవో జారీ చేయాలని,అదే విధంగా జీవనాధారమైన మటన్ షాపుల కోసం ఉచిత కరెంటు సరఫరా చేయాలని, 100 శాతం సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆరెకటిక మండల గౌరవ అధ్యక్షులు బాలాజీ, ప్రధానకార్యదర్శి రాఘవేంద్ర,వెంకట్రావ్, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి శివాజీ ఆరెకటిక యువసేన అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికకై కసరత్తు



గృహలక్ష్మి దరఖాస్తుదారుల స్థితిగతులను పరిశీలిస్తున్న అధికారులు

**చిన్నచింతకుంట,ఆగస్టు18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాతీసుకొచ్చిన గృహలక్ష్మిపథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఎంపికకై అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాలలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నలబ్దిదారుల ఇంటికివెళ్లి వారి స్థితిగతులను పరిశీలించారు. ఇల్లు ఉందా ఎలాంటి ఇల్లు ఉంది, ఖాళీస్థలం ఉందా అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.చిన్న వడ్డెమాన్,పెద్ద వడ్డెమాన్, నెల్లికొండి,ఉంద్యాల తదితగ్రామాలలో పర్యటించినగృహలక్ష్మి లబ్ధిదారులను ఎంపిక ప్రక్రియను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

## సర్వాయి పాపన్న ఆశయాలు కొనసాగిస్తాం

**తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.నర్సింహ్మగౌడ్**



సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్,ఆగస్టు18 ప్రభాతవార్త:** తెలంగాణ తొలి విప్లవవకారుడు, బహుజనుల రాజ్యంకోసం గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దామని తెలంగాణ గౌడసంఘం రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పి. నర్సింహగౌడ్ పిలుపునిచ్చారు. సర్వార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం పట్టణంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న ఆయనపాపన్న చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల రాజ్యంకోసం నిరంతరం పోరాడారని అన్నారు.కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు,మాజీ ఎంపిపి బి.చంద్రకాంత్‌గౌడ్, ఎల్.నరసింహులు గౌడ్,జగదీష్‌గౌడ్, నారాయణగౌడ్, గోపిగౌడ్, నారాయణగౌడ్,సత్యనారాయణగౌడ్,అశోక్‌కుమార్‌గౌడ్,విజయగౌడ్, రాజాగౌడ్,నాగరాజుగౌడ్, లక్ష్మినారాయణగౌడ్, శ్రీనివాసులు, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులురాజుల ఆశిరెడ్డి, బి.నర్సింలు, బిజెపి నాయకులు బాల్‌రెడ్డి,మల్లికార్జున్, బి.రాజశేఖర్‌రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు పృథ్వీరాజ్, దత్తాత్రేయ,బండారి ఆనంద్,ముదిరాజ్ సంఘం నాయకులుకావలి తాయప్ప,నీలప్ప,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులుశివకుమార్, ఆర్ఎస్ఎస్ నాయకుడు కావలి వెంకటేష్ పాల్గొన్నారు.



సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**ఖిల్లాఘణపురం,ఆగస్టు 18, ప్రభాతవార్త:** గౌడ సంఘం అధ్యక్షుడు గోదా ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలను బస్టాండ్ ఆవరణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షులు గోదా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన చక్రవర్తి మన తెలంగాణలో పుట్టడం మన తెలంగాణ సమాజానికి భారతదేశానికి ఒక విప్లవ వీరుడుగా బహుజన సమాజాన్ని ఏకం చేసి 21 కోటలు కట్టి గోల్కొండ జల్లాకు రాజుగా చక్రవర్తిగా గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఎంపిపి కృష్ణ నాయక్, జడ్పీటీసీ సామ్యనాయక్, సర్పంచ్ వెంకటరమణ, సింగిల్‌విండో చైర్మన్ మురళీధర్ రెడ్డి,ఇరిగేషన్ డీఈ సత్యనారాయణగౌడ్,షాపూర్ సర్పంచ్ బాల ఆంజనేయులుగౌడ్, మాజీ సర్పంచులు మన్యంగౌడ్, కృష్ణయ్య గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డీలర్ రమేష్, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు విక్రమ్ , బీజేపీ జిల్లాఅధికార ప్రతినిధి బుచ్చిబాబుగౌడ్, ఎంపీటీసీ ఆశాజ్యోతి కృష్ణయ్య, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య, డాక్టర్ నరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, టీచర్‌శోభరాణి, గౌడ సంఘాల నాయకులు బుజ్జిబాబుగౌడ్, ఎల్లగౌడ్, పెద్ద ఆంజనేయులుగౌడ్, రాజేంద్రగౌడ్, నరసింహాగౌడ్, తోకమన్యంగౌడ్, సత్యంగౌడ్, మాధవగౌడ్, అశోక్ గౌడ్, రవిగౌడ్, చంద్రయ్యగౌడ్, రమేష్ గౌడ్, మల్లేష్‌గౌడ్, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటంతత వద్ద నివాళులర్పిస్తున్న బీఎస్పీ పార్టీ నాయకులు

**ఇటిక్యాల,ఆగస్టు 18 ప్రభాతవార్త:** తెలంగాణ బహుజన చక్రవర్తి పోరాటయోధుడు మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపాల్, మండల పార్టీ అధ్యక్షుడు యువరాజ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ బహుజన చక్రవర్తి పోరాట యోధుడు దొరల అరాచకాలను మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడని కొనియాడారు. కార్యక్రమంలో జాన్, స్వామిదాసు, దావీదు, కృష్ణయ్య, నల్లన్న పాల్గొన్నారు.

**నారాయణపేటలో:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి జడ్పీ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గందె అనసూయలు నివాళు లర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ శివాజీ అని దాదాపు 300ల సంవత్సరాల క్రితమే వెనకబడిన వర్గాల కోసం పోరాడిన గొప్ప మహావీరుడు మన పాపన్నగౌడ్ అని తెలంగాణ ప్రాంతంలో తొలి బహుజన రాజు మన సర్వాయిపాపన్నగౌడ్ మహారాజ్ అని,భూస్వాముల అక్రమ సంపాదనను దోచి పేద ప్రజలకు పంచినపేద ప్రజల దేవుడు మన సర్వాయి పాపన్నగౌడ్ అని,మన ప్రభుత్వం పాపన్నగౌడ్ బహుజనులకోసం, అటడుగు అణగారిన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలకు గాను గుర్తించి అధికారికంగా జయంతినినిర్వహిస్తుందని అన్నారు.ఇలాంటిగొప్ప కార్యక్రమాలను నిర్వహి స్తూ ఈ విధంగా అన్ని వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందిస్తున్న మనముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌సరిత,సతీష్‌గౌడ్, జిల్లాగౌడ సంఘం నాయకులు, అధికారులు,కృష్ణమాచారి, పలువురు జిల్లా అధికారులు, కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

**గద్వాలలో:**బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిరూపించారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ హాలులో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ కులమతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాటం గొప్ప విష యమని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్వేత ప్రియదర్శిని, రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయశాఖ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్‌లో:** పరిమిత వనరులతో ఏదైనా సాధించవచ్చని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిరూపించారని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. పట్టుదలతో దేనినైనా సాధించేందుకు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. అందుబాటులో ఉన్న కొంతమందిని ఒక బృందంగా ఏర్పాటు చేసుకొని పేదవాళ్లను ఇబ్బంది పెడుతున్న వారితో పోరాటం చేసి దురాగతాలను తిప్పికొట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఆయన కొనియాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, స్థానిక సంస్థలఇంఛార్జి అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య,జిల్లా బిసి సంక్షేమశాఖఅధికారినిఇందిర, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 18 ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి జడ్పీ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గందె అనసూయలు నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ శివాజీ అని దాదాపు 300ల సంవత్సరాల క్రితమే వెనకబడిన వర్గాల కోసం పోరాడిన గొప్ప మహావీరుడు మన పాపన్నగౌడ్ అని తెలంగాణ ప్రాంతంలో తొలి బహుజన రాజు మన సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ అని, భూస్వాముల అక్రమ సంపాదనను దోచి పేద ప్రజలకు పంచినపేద ప్రజల దేవుడు మన సర్వాయి పాపన్నగౌడ్ అని,మన ప్రభుత్వం పాపన్నగౌడ్ బహుజనులకోసం, అట్టడుగు అణగారిన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలకు గాను గుర్తించి అధికారికంగా జయంతిని నిర్వహిస్తుందనిఅన్నారు.ఇలాంటి గొప్పకార్యక్రమాలను నిర్వహిస్తూ ఈ విధంగా అన్ని వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందిస్తున్న మన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సరిత,సతీష్‌గౌడ్, జిల్లాగౌడ సంఘం నాయకులు, అధికారులు,కృష్ణమాచారి, పలువురు జిల్లా అధికారులు, కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఏఎన్‌ఎంల సమ్మె



బొడ్డెమ్మలు కొడుతూ నిరసన తెలుపుతున్న ఏఎన్‌ఎంలు

**వనపర్తి వైద్య విభాగం ,ఆగస్టు 18, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో మూడవ రోజు సమ్మె కొనసాగిస్తున్న రెండవ ఏఎన్‌ఎంలు శుక్రవారం పంచాయతీ రాజ్ కార్యాలయం ఆవరణంలో బొడ్డెమ్మలు కొడుతూ నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 16 సం.లుగా పని చేస్తున్నా సుమారు 6వేల మంది ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని, ఏఎన్‌ఎంల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఇన్నేళ్లుగా పని చేస్తున్న వారిని కాదని కొత్తగా1520 మంది మల్టీపర్పస్ నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్, సీపీఐ పట్టణకార్యదర్శి రమేష్, ఏఎన్‌ఎం నాయకులు కృష్ణవేణి, సుమిత్ర, లక్ష్మమ్మ, పార్వతి, రాధా,లలిత, శ్రీదేవి, పరమేశ్వరి , తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరిక



బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

**ధరూర్,ఆగస్టు 18 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని గుర్రంపల్లికి చెందిన బిజెపి పార్టీ నాయకులు విక్రమ్‌సింహారెడ్డి ఆయన అనుచరులతో కలిసి ఆ పార్టీని విడిచి నేడు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచుటకు బిఆర్‌ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిసుదర్శన్‌రెడ్డి, ధరూర్ మండల రైతుసంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య, మండలపార్టీ అధ్యక్షుడు డిఆర్‌విజయ్,బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి,విజయ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవాగ్రో కంపెనీ ఆధ్వర్యంలో జపాన్ బృందం పర్యటన



**అయిజ,ఆగస్టు 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉత్తనూర్ గ్రామంలో శుక్రవారం జీవాగ్రో కంపెనీ ఆధ్వర్యంలో జపాన్ బృందం పర్యటించింది. ఇందులో భాగంగా మిర్చి పంటపై అల్టిమేర్, ఆర్మచురా ప్రొడక్ట్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. మిర్చి పంటలో వచ్చే అన్ని రకాల పురుగు, దోమ,త్రిప్స్‌ని అన్నిదశలలో సమూలంగా నిర్మూలిస్తుందని జపాన్ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. కార్యక్రమంలో జీవాగ్రో కంపెనీ ప్రతినిధులు జికె పరశురాముడు, జాజాహరికృష్ణ ఆర్‌ఎంఎం రైతులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఛైర్మన్ ఆర్థిక సాయం



**భూత్పూర్,ఆగస్టు 18 ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన గడ్డం జంగమ్మ గురువారం రాత్రి అనారోగ్యం వల్ల మృతి చెందగా విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్ శుక్రవారం ఉదయం నాలుగో వార్డులోని మృతురాలి ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి తనవంతు సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఛైర్మన్ వెంట మార్కెట్ కమిటి మాజీ వైస్ ఛైర్మన్ సత్తూరు నారాయణగౌడ్‌తో పాటు నాయకులు టి. మురళీధర్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు, గడ్డంరాములు, గడ్డంప్రేమ్, గడ్డం యాదయ్య, మండ వెంకటయ్య ఉన్నారు.

# 26న కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

**● మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి టౌన్,ఆగస్టు 18, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆగస్టు 26వ తేదీన జరిగే కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాలో లక్ష్యం మేరకు మొక్కలు నాటడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆసరా పింఛన్‌దారుల భాగస్వామికి పింఛన్ దరఖాస్తుల పరిష్కారం,హరితహారం, దశాబ్ది ఉతనసవాల సంపద వనాలు, గృహలక్ష్మి, మైనార్టీ వెనుకబడిన తరగతుల కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, రెండవ విడత గొర్రెల పంపిణీ, కారుణ్య నియామకాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తు ఆగస్టు 26న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. సంపద వనాలు సైతం గుర్తించిన సైట్‌లలో మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెండవ విడత గొర్రెల పంపిణీపై మాట్లాడుతూ... ఇప్పటికే 142 యూనిట్లు గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. మరో 24 యూనిట్లు రేపటిలోగా వస్తాయని తెలిపారు. మరో ఇద్దరు అధికారులను పంపించి వారం రోజుల్లో లక్ష్యం మేరకు గొర్రెల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం, బీసీ కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు లబ్ధిదారులను గుర్తించి ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని త్వరలోనే యూనిట్లు గ్రౌండింగ్ చేయడం జరుగుతుందన్నారు. గృహ లక్ష్మి పథకంకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని, వాటిని గడువులోగా క్షేత్రస్థాయిలో పరిశీలించి స్క్రూటీని పూర్తి చేయించడంజరుగుతుందన్నారు.షెడ్యూల్డ్ కులాల వారికి హౌజ్ సైట్ పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఆసరా పింఛన్ తీసుకుంటూ మరణించిన వారి జీవిత భాగస్వామికి ఆసరా పింఛన్ ఇచ్చేందుకు వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో కారుణ్య నియామకాల కోసం వచ్చిన దరఖాస్తులు పరిశీలించి ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ తిరుపతి రావు, పీడీ డీఆర్‌డీవో నర్సింలు, పశు సంవర్ధక శాఖ అధికారి, బీసీ సంక్షేమ అధికారి, డీపీవో, ఈడీ , ఎస్సీ కార్పోరేషన్ అధికారి,ఆర్డీవో తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు

# సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలి

**● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 18 ప్రభాతవార్త:** పరిమిత వనరులతో ఏదైనా సాధించవచ్చని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిరూపించారని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. పట్టుదలతో దేనినైనా సాధించేందుకు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. అందుబాటులో ఉన్న కొంతమందిని ఒక బృందంగా ఏర్పాటు చేసుకొని పేదవాళ్లను ఇబ్బంది పెడుతున్న వారితో పోరాటం చేసి దురాగతాలను తిప్పికొట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఆయన కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనంలోని ఎన్ఐసి సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని రాష్ట్ర ఉత్సవంలా నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగానే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జల్లా షాపూర్‌లో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆనాడు కొందరు పేదవాళ్లపై దురాగతాలకు ఓడి గట్టిగా వాటిని తిప్పికొట్టేందుకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకుని వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందని, అంతేకాక ఎన్నో కోటలను జయించిన చరిత్ర సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ఉందని చరిత్ర ద్వారా తెలుస్తున్నదని అన్నారు. తనకున్న పరిమిత వనరుల ద్వారా ఏదైనాసాధించగలమని సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ నిరూపించారని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్టులో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారని కలెక్టర్ వెల్లడించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు,స్థానిక సంస్థలఇంఛార్జి అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య,జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారిని ఇందిర, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రవినాయక్

# పార్కు స్థలాలు కబ్జా చేయాలని చూస్తే చర్యలు తప్పవు

**● అగ్రి గోల్డ్ వెంచర్ పార్కులో వెలసిన అక్రమ ప్లాట్లు..**

**● జేసీబీతో తొలగించిన మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి**

**వనపర్తి టౌన్,ఆగస్టు 18, ప్రభాతవార్త:** వెంచర్‌లో పార్కు కోసం వదిలిన స్థలంలో నిబంధనలు ఉల్లంఘించి ప్లాట్లు వేస్తే చర్యలు తప్పవని వనపర్తి మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి లు అన్నారు. వనపర్తి పట్టణంలోని 4వ వార్డు అగ్రి గోల్డ్ వెంచర్‌లో పార్కు స్థలాన్ని కొందరు రియల్ వ్యాపారులు అక్రమంగా ప్లాట్లు వేశారు. దీంతో స్పందించిన మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్,కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి లు స్పందించి పార్కు స్థలాన్ని సందర్శించారు. అనంతరం పార్కులో వేసిన అక్రమ ప్లాట్ల రాళ్లను జేసీబీతో తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ గతంలో అగ్రిగోల్డ్ సంస్థ వేసిన వెంచర్‌లో మూడు పార్కు స్థలాలు ఉన్నాయని,కానీ అందులో ఉన్న ఒక పార్కు స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా ప్లాట్లు వేశారని తెలిపారు. అట్టి అక్రమ ప్లాట్లను జేసీబీతో తొలగించడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఎవరైనా పార్కు స్థలాలను కబ్జా చేయాలని చూస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరి వెంట టీపీఎస్ సిబ్బంది సుమన్ తదితరులు ఉన్నారు.



అక్రమంగా వేసిన ప్లాట్లను తొలగిస్తున్న దృశ్యం

# బిజెపిని విమర్శిస్తే దీటైన జవాబిస్తాం

**● ఎన్నికల ముందు డ్రామాలా కళాశాల మంజూరు ● బిజెపి నాయకులు**

**చిన్నచింతకుంట,ఆగస్టు18 ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ నేతలు బిజెపిని విమర్శిస్తే ధీటైన జవాబు ఇస్తామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ నాయకుల క్షీరాభిషేకాలు హాస్యాస్పదంగా ఉందని, జూనియర్ కళాశాల కోసం ముగ్గురు మంత్రులు మూడుసార్లు మంజూరు చేస్తూ జిఓ ఇవ్వడం, ఎన్నికల ముందు ఈ డ్రామాగా ఉందన్నారు. ఈ అకాడమిక్ మధ్యలో కళాశాల మంజూరు పత్రం చూపించి క్షీరాభిషేకం చేయడం ప్రజలను మోసం చేయడం కాదా అని ఆయన విమర్శించారు. మండల బిజెపిశాఖ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల, 30 పడకల ఆసుపత్రి, గురుకుల పాఠశాల మంజూరు కోసం 68 రోజులు రిలే నిరాహార దీక్షలుచేయడంతో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేసే పార్టీ బిజెపి అని తెలిపారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రి, మహిళా డాక్టర్ నియామకం చేపట్టాలని, గురుకుల పాఠశాలకు సొంత భవనం ఏర్పాటు చేసేంత వరకు బిజెపి పోరాటం చేస్తుందన్నారు. నిన్నజరిగిన ర్యాలీలో జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి పక్కనే ఉన్న కూడా స్థానిక నాయకులు 40 ఏండ్ల నుంచి కానీ అభివృద్ధి ప్రస్తుత ఎమ్మెల్యేనే చేశాడంటూ చెప్పడంఅవివేకం.గతంలో స్వర్ణసుధాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ప్రస్తుతం జడ్పీ ఛైర్మన్‌గా ఉన్న సంగతి మరిచారా, బిఆర్‌ఎస్ నేతలు మాటలకు కూడా బాధ్యులా? సమాధానం చెప్పగలరా? మీ నాయకురాలును పరోక్షంగా మీరే అవమానిస్తూ మమ్మల్ని విమర్శిస్తారా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ నేతల హడావిడి చూస్తుంటే ఓటమి భయం పట్టుకున్నట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపిని విమర్శించే ముందు మీ స్థాయి ఏంటో గుర్తుంచుకోవాలన్నారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ రమేష్, మండల అధ్యక్షుడు దశరథ్, బిజెపి జిల్లా నాయకులు రాములు, వెంకటన్న, నర్సింహ,మహేష్, మండల ప్రధానకార్యదర్శులునరెందర్,నరేష్, నాయకులు కృష్ణ,మధు, బాలు,చిట్టెన్న,శేఖర్, జలీల్, రుతురాజ్, శరత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి జయంతి

**మక్తల్,ఆగస్టు 18 ప్రభాతవార్త:** దివంగత మాజీ ఎమ్మెల్యే కొతనతకోట దయాకర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మక్తల్ నియోజకవర్గంలో మాగనూరు మండల కేంద్రంలో ఆయన చిత్రపటంఏర్పాటు చేసి కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మక్తల్ స్థానిక పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంణంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి వారి కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి వారి కుమారులు సిద్ధార్థరెడ్డి, కార్తికేయరెడ్డి,జగదభిరెడ్డి హాజరై ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు వారి చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీతాదయకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేయడం జరిగిందని త్వరలోనే ఏ పార్టీలోకి వెళ్లేది తెలుపు తానని ఈ నియోజకవర్గంలోఉన్న క్యాడర్‌తో సమావేశమై త్వరలోనే ప్రకటిస్తానని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మధు సూదన్‌రెడ్డి, వద్వాట్ రవిందర్, సిద్ధార్థరెడ్డి, గుడిగండ్ల ఖాజా, విష్ణువర్ధన్‌రెడ్డి, నరెందర్‌రెడ్డి, చంద్రకాంత్, లింగప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్లప్ప, రాములు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

## భార్య భర్తలు ఒకరిపై ఒకరు దాడి

**-14 రోజుల రిమాండ్ విధించిన వనపర్తి కోర్టు**

**ఖిల్లాఘణపురం,ఆగస్టు18, ప్రభాతవార్త:** భార్య భర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకుని గాయాలు కావడంతో భార్యపై భర్త కేసు, భర్తపై భార్య కేసులు పెట్టుకకున్న సంఘటన మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పిట్టల తిరుపతయ్య,అతని భార్య పిట్టల లక్ష్మి ఇద్దరు గృహ హింంస కేసు గతంలలో అయినప్పటి నుండి విడిగా ఉంటూ ఎవరికి వారే జీవనం సాగిస్తున్నారు. జూలై 14వ తేదీన పిట్టలలక్ష్మి వనపర్తి నుండి ఉప్పరిపల్లికి వచ్చి తన భర్త తిరుపతయ్యపై దాడి చేయగా అతనికి గాయాలయ్యాయి. తిరుపతయ్య తనపై దాడి చేసిన భార్య లక్ష్మిపై దాడి చేయగా ఆమెకు గాయాలయ్యాయి.ఇరువురు భార్యభర్తలు ఒకరిపైఒకరు కేసులు పెట్టుకున్నారు. రెండు కేసులు నమోదు చేసుకున్న ఎస్ఐ శ్రీహరి ఇరువురు పోలీసులు విచారణ అనంతరం శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం వనపర్తి కోర్టు నందు హాజరు పరచగా వారిద్దరికి కోర్టు 14 రోజులు రిమాండ్‌విధించడంజరిగిందని ఎస్ఐశ్రీహరి ఒకప్రకటనలో తెలిపారు.

## మంచినీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే



మంచినీటి సమస్య తీర్చడానికి బోరు వేయిస్తున్న దృశ్యం

**మాగనూరు,ఆగస్టు 18 ప్రభాతవార్త:** మండలంలోని గురురావ్ లింగంపల్లి గ్రామంలో ఉన్న మంచినీటి సమస్యను ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తన సొంత నిధులు సిడిపి 2లక్షల ఖర్చుతో బోరు వేయించి ఆ గ్రామంలో ఉన్న మంచినీటి సమస్యను తీర్చడం జరిగింది. గ్రామంలోని ప్రజలు చాలా సంవత్సరాలుగా సమస్య ఉన్నందున ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన నూతన బోరును వేయించి సమస్యను తీర్చానని విన్నవించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు,సింగిల్‌విండో ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, కడుమురు ఎల్లారెడ్డి, ఈశ్వర్‌యాదవ్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## బిసి బంధు చెక్కుల పంపిణీ



బిసి బంధు పథకాలను అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు18 ప్రభాతవార్త:** నాయి బ్రాహ్మణులను ఆదుకునే వారికే తమ మద్దతు ఉంటుందని నాయి బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నారు. అమరచింత మండలంలో ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే నాయి బ్రాహ్మణులకు బిసి బంధులో భాగంగా లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, నందిమల రాజు, యాంకి రాము, మధు పాల్గొన్నారు.

## ఆరెకటికలను బీసీ ఏ ఉప కులాలుగా గుర్తించాలి

**వీపనగండ్ల ,ఆగస్టు 18, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రం నుండి ఆరెకటిక కులాల హక్కుల సాధన కొరకు శుక్రవారం ఆరెకటిక రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఛలో ఇందిరా పార్కు దగ్గర మహాధర్నా కోసం వీపనగండ్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి ఆరెకటిక కులస్తులు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల ఆరెకటిక సంఘం అధ్యక్షుడు శివాజీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆరెకటికల కోసంమద్యం టెండర్లలో 30శాతం రిజర్వేషన్ కేటాయించాలని, బీసీడీ రిజర్వేషన్ నుండి బీసీ ఏ రిజర్వేషన్ హోదాకల్పిస్తు జీవో జారీ చేయాలని,అదే విధంగా జీవనాధారమైన మటన్ షాపుల కోసం ఉచిత కరెంటు సరఫరా చేయాలని, 100 శాతం సబ్సిడీతో కూడినబ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆరెకటిక మండల గౌరవ అధ్యక్షులు బాలాజీ, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర,వెంకట్రావ్, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి శివాజీ ఆరెకటిక యువసేన అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

**ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ : గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 18 ప్రభాతవార్త:** బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నిరూపించారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ హాలులో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ కులమతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి ఆదర్శనీయుడని ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్నగౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్వేత ప్రియదర్శిని, రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయశాఖ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు